అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
మంగళవారం 24 జనవరి 2023

నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దుర్గం రాజేష్

నవతెలంగాణ- మంచిర్యాల



నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పాత మంచిర్యాలకు చెందిన దుర్గం రాజేష్‌ను ఎన్నుకున్నారు. సోమవారం గోదావరిఖనిలో జరిగిన సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ప్రొఫెసర్ జాడి మురళీధర్, దుర్గం నర్సయ్య వ్యవహరించారు. తనకు పదవీ బాధ్యతలు రావడానికి సహకరించిన శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, సంఘం సీనియర్ నాయకులకు రాజేష్ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి అన్ని జిల్లా కమిటీలు వేసి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-జైనథ్



క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన జట్టుకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ బహుమతులను అందజేశారు. కొన్ని రోజుల నుండి మండలంలోని మాకోడ గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. సోమవారం ఫైనల్ మ్యాచ్‌లో జైనథ్ జట్టుకు మొదటి బహుమతి రూ.50వేలు, యాపల్‌గూడ జట్టుకు రెండో బహుమతి రూ.25వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, రైతుబంధు కోఆర్డినేటర్ లింగారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ మాదస్తు సురేఖ-వెంకన్న పాల్గొన్నారు.

వినతులు సరే..పరిష్కారం ఏదీ..?

- దరఖాస్తుల పరిశీలనకే పరిమితమైన పోడు సమస్య
- త్రీఫేజ్ సౌకర్యం లేక పంటలకు అందని సాగునీరు
- ఏండ్లుగా సమస్యలతో ఆదివాసీ గిరిజనుల సహవాసం
- ప్రహసనంలా మారుతున్న దర్బార్ నిర్వహణ
- నేడు కేస్లాపూర్‌కు మంత్రులు, ప్రజాప్రతినిధుల రాక

వినతులు అందజేయడమే తప్ప..వాటికి పరిష్కారం లభించడం లేదు. సమస్య పరిష్కరిస్తామని ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలు కాగితాలకే మిగిలిపోతున్నాయి. ఎప్పటికైనా అధికారులు కనికరించకపోతారా అనే ఆశతో ఆదివాసీ గిరిజనులు అందజేస్తున్న విజ్ఞప్తులకు ఏండ్లు గడుస్తున్నా మోక్షం లభించడం లేదు. ఆదివాసీ గిరిజనుల నుంచి వినతులు స్వీకరిస్తున్న అధికారులు వాటికి నమోదు చేసుకుంటూ అలాగే వదిలేస్తున్నారు. వాటిలో ఒకటి, రెండు సమస్యలను పరిష్కరించి మిగితా వాటిని పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఫలితంగా అనేక మంది నిరుపేద లబ్ధిదారులు వాటి పరిష్కారం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మరోపక్క గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు అందజేస్తామని దరఖాస్తులు స్వీకరించిన అధికారులు పరిశీలనకే పరిమితం చేశారు. ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో ఏండ్లుగా నానుతున్న ఈ పోడు సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోతోంది. వీటితో అనేక సమస్యలు అలాగే మిగిలిపోతున్నాయి. నాలుగేండ్ల అనంతరం కేస్లాపూర్‌లో మంగళవారం గిరిజన దర్బార్ నిర్వహించనున్నారు. రాష్ట్ర మంత్రులు సత్యవతిరాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఇంద్రవెల్లి

ఆదిలాబాద్ జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా భావిస్తున్న ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో నేడు గిరిజన దర్బార్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి ఏటా నిర్వహించే నాగోబా జాతర సందర్భంగా అధికార యంత్రాంగం ఈ దర్బార్‌ను నిర్వహిస్తోంది. ఆదివాసీ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతుల రూపంలో అందజేస్తారు. అధికారులు వీటిని పరిశీలించి పరిష్కరించాల్సి ఉంటుంది. ఈ దర్బార్ కోసం ఐటీడీఏ పరిధిలోని అనేక మంది ఆదివాసీ గిరిజనులు తరలివచ్చి వినతులు అందజేస్తారు. కానీ ఈ దర్బార్ కేవలం ప్రహసనంలా మారుతోందనే విమర్శలున్నాయి. కేవలం దరఖాస్తుల స్వీకరణకే పరిమితమవుతున్న అధికారులు వాటి పరిష్కారానికి చొరువ చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోపక్క గిరిజనుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న ట్రైకార్ రుణాలు, గిరివికాసం వంటి పథకాలు కేవలం కొందరికి మాత్రమే పరిమితమవుతున్నాయనే విమర్శలున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలు కలిగిన వారికే ప్రయోజనం చేకూరుతోందని.. సామాన్య ఆదివాసీ గిరిజనులకు మాత్రం రిక్తహస్తమే ఎదురవుతోందనే ఆరోపణలున్నాయి.

అపరిష్కృతంగానే సమస్యలు..!

ఆదివాసీ గిరిజనులు ఏండ్లుగా సమస్యలతో సహవాసం చేస్తున్నారు. వారి జీవనాధారంలో కీలకమైన పోడు భూమి సమస్య అపరిష్కృతంగానే మారింది. పోడు భూములకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన సైతం చేపట్టారు. తదుపరి ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. దీంతో పోడుకు పట్టాలు రాక ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. మరోపక్క గిరివికాసం కింద బోర్లను సైతం కొందరికే పరిమితం చేస్తున్నారు. మండలం యూనిట్‌గా తీసుకొని కొందరు రైతులను ఎంపిక చేస్తున్నారు. దీంతో అనేక మంది రైతులు బోర్లు లేక..త్రీఫేజ్ కరెంటు సౌకర్యం లేక సాగునీటికి దూరమవుతున్నారు. కేవలం వర్షాధారం మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారు. మరోపక్క ట్రైకార్ రుణాలు సైతం అర్హులైన అందరికీ అందని ద్రాక్షగానే మారుతున్నాయి. ఇందులోనూ రాజకీయ జోక్యం ఉందనే ఆరోపణలున్నాయి. మరోపక్క పక్కా గృహాలు లేక ఏండ్లుగా పూరిగుడిసెల్లోనూ నివాసం ఉండాల్సి వస్తోంది. ఆదివాసీ, గిరిజనులు అధికంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని డిమాండ్ ఉన్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దీంతో గిరిజన యువతలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మరోపక్క భూమి లేని నిరుపేద గిరిజనులు అనేక మంది ఉన్నారు. వీరంతా మూడు ఎకరాల భూమి అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. తాజాగా నిర్వహించే గిరిజన దర్బార్‌లో స్వీకరించే వినతులకైనా పరిష్కారం లభించాలని ఆదివాసీ గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి : పూసం సచిన్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి

నాగోబా జాతర సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న దర్బార్‌లో ఆదివాసీ గిరిజనులు అందజేస్తున్న వినతులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి. కేవలం స్వీకరణకే పరిమితం కాకుండా వాటిని పరిశీలించి అర్హులైన అందరికీ ఆయా పథకాలు వర్తింపజేయాలి. ఇది వరకు అందజేసిన దరఖాస్తులను కూడా పరిష్కరించాలి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఆ దిశగా కృషిచేయాలని కోరుతున్నాం.



ఏండ్లుగా పరిష్కారానికి నోచుకోవడం లేదు : పుర్క బాపురావు, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి

కేస్లాపూర్‌లో 1946లో హైమన్‌డార్ఫ్ ఆధ్వర్యంలో ఈ దర్బార్‌ను నిర్వహించారు. అప్పట్లో ఇక్కడ చేసిన తీర్మానాలు పరిష్కారమయ్యేవి. కానీ తాజాగా 70ఏండ్లు గడుస్తున్నా ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. పోడు భూములు, విద్యా వైద్యంతో పాటు అనేక సమస్యలు వేధిస్తున్నాయి. పది మంది ఎమ్మెల్యేలు ఉన్నా గిరిజన యూనివర్సిటీ తెచ్చుకోలేదు. ఇప్పటికే పంటలకు కరెంటు లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జాతరలో తీసుకుంటున్న అర్జీలకు రసీదులు ఇస్తున్నారు తప్పితే వాటిని పరిష్కరించడం లేదు. రాజకీయ వేదికగా మారుతోంది.



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ - వాంకిడి

రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు 120 నుండి 150 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. కళ్లద్దాలు కూడా పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసే విధంగా చూడాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రెహీమొద్దీన్, సర్పంచ్ బండె తుకారాం, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపూర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ అన్నారు. సోమవారం మండలంలోని ఖానాపూర్, తర్లపాడు, మస్కాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన మహిళలతో మాట్లాడారు. రిజిస్టర్‌లను పరిశీలించారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సోమవారం పరిశీలించారు. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చీకట్లో ఉన్న వారికి వెలుగులు నింపేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ ఓంప్రకాష్, ఎంపీపీ రోజారమణి, జెడ్పీటీసీ పుష్పలత, డాక్టర్ సుంకన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా కంటి వెలుగు శిబిరాలను వారి గ్రామాల్లోనే ఏర్పాటు చేసినట్టు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీల్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని నవెగాం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరానికి వచ్చే వారి కండ్లను జాగ్రత్తగా పరిశీలించి సరిపడే కంటి అద్దాలను ఇవ్వడంతో పాటు మందులు పంపిణీ చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మరుగుదొడ్ల వంటి సదుపాయాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత, వైద్యురాలు సుజాత, సూపర్‌వైజర్ నర్సయ్య పాల్గొన్నారు.

దహెగాం : కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కంటి సమస్యలతో బాధపడకూడదని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని కంటి సమస్యను దూరం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్, నాయకులు మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-జైనథ్

పాఠశాలలో నిఘా కొరకు బాలాపూర్ గ్రామ సర్పంచ్ జక్కుల వినోద్ సొంత నిధులతో సీసీ కెమెరాలను అమర్చారు. రూ.లక్షా 50వేలతో ప్రాథమిక పాఠశాలలో సీసీ కెమెరాలను అమర్చామని సర్పంచ్ తెలిపారు. ఇటీవలే లక్ష రూపాయలతో ఆట స్థలంలో విద్యార్థులకు ఇబ్బంది కల్గకుండా మొరం వేయించామన్నారు. పాఠశాల అభివృద్ధికి అన్ని వేళల సహాయ, సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-ఖానాపూర్

మండలంలోని గోడలపంపు గ్రామ ఉప సర్పంచ్, ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు సోమవారం ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతోందన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలం దక్కుతుందని తెలిపారు. పథకాలకు దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తోందని తెలిపారు.

అటవీ జంతువులను వేటాడితే పీడీయాక్టు నమోదు

దహెగాం : అటవీ జంతువులను వేటాడితే పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు అన్నారు. సోమవారం మండలంలోని దిగిడ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా 35 మంది వృద్ధులకు దుప్పట్లు, 10 నిరుపేద కుటుంబాలకు రెండు క్వింటాళ్ల బియ్యం, యువకులకు వాలీబాల్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరు కూడా అటవీ జంతువులను చంపేందుకు విద్యుత్ తీగలను అమర్చవద్దన్నారు. విద్యుత్ తీగల వల్ల అటవీ జంతువులతో పాటు పంట పొలాలకు వెళ్లే అమాయక రైతుల ప్రాణాలు పోతున్నాయన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైన అపరిచిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సనత్‌కుమార్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 253 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
SHANKAR LANKA & Others .... Opponents

To,
OP-1 SHANKAR LANKA, S/o. BAPU RAO, aged about: 45years, Occ: Civil Construction Contractor, R/o. H.No 4-3-397, Bhukthapur, Adilabad, TELANGANA.
OP-3 ASADULLAH KHAN, S/o. USMAN KHAN, aged about 55 years, Occ: Driver, TSRTC- Adilabad, R/o. HNO.8-504, old Colony, Khagaznagar, Kumurambheem (Asifabad), TELANGANA.
OP-4 RAJA SHEKAR REDDY YERRAM, S/o. SEETHA REDDY, aged about 36 years,Occ: Shiva Sai Milk Center-Adilabad, R/o. LIG-104, APHB Colony, Adilabad,TELANGANA.
OP-5 BHEEM RAO SARPE, S/o. REVAJI, aged about 51 years, Occ: Conductor, TSRTCAdilabad,R/o. HNO.3-228, Tailors Colony, Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 264 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
NARENDER KANTHI, & Others .... Opponents

To,
OP-1 NARENDER KANTHI, S/o. POSHETTY, aged about: 35years, Occ: Assistant Associate SBI Banjarahills Hyderabad., R/o. H.No. 1-8-598, Achaiah Nagar, Near RTC Kala Bhavan, Musheerabad, Hyderabad, TELANGANA.
OP-5 MOBEN SHAIK, S/o HUSSAIN SAHEB, aged about 35 years, Occ: Postal Assistant India Post Hyderabad., R/o. H.No. 10-6-275 Flat No. 134/B, 1st Floor 5th Blook, Saroornagar, Dist. Rangareddy, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad-I.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 246 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
ARKA GOVIND RAO & Others .... Opponents

To,
OP-2 HANMANTH RAO ARKA, S/o. MADHAV RAO, aged about 33 years, Occ: Police Constable, PC-3378 Spl. Party Adilabad, R/o. H.No. 1-334, Lakkaram, Vill& Mdl: Utnoor, Dist: Adilabad, TELANGANA.
OP-4 BHIM RAO ATHRAM, S/o. RAMU, aged about 47 years, Occ: Asst. Sub - Inspector Of Police Adilabad, R/o. H.No. 3-98/1, Rajeev Nagar, Vill & Mdl: Gudihathnoor, Dist:Adilabad, TELANGANA.
OP-5 ARVIND KUMAR PAWAR, S/o. SAVAIRAM, aged about 42 years, Occ: School Asst.-GAHS Rimma Mdl: Indarvelly, R/o. H.No. 14-50/27, Vill: Harkapur, Mdl: Utnoor, Dist: Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 271 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
KISHAN RAO KERAM & Others .... Opponents

To,
OP-1 KISHAN RAO KERAM, S/o. NARAYANA, aged about: 44years, Occ: Asst. Branch Postmaster Post Office Jainoor Dist. Adilabad., R/o. H.No. 1-5, Ushegav, Vill. & Mdl. Jainoor, Dist. Adilabad, TELANGANA
OP-2 SHYAM RAO VEDMA, S/o BHEEM RAO, aged about 43 years, Occ: SGT Govt TWAHS(Sports) K.B. Complex Utnoor Dist. Adilabad., R/o. H.No. 6-71/1, Vill. Danthanpally,Mdl. Utnoor, Dist. Adilabad, TELANGANA.
OP-3 ABDUL HAMEED SHAIK, S/o SHAIK ZABBAR, aged about 47 years, Occ: Asst.Branch Postmaster Post Office Jainoor Dist. Adilabad., R/o. H.No. 1-17, Vill. Pangidi, Mdl. Sirpur-U, Dist. Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 268 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
SRIKANTH PETLA & Others .... Opponents

To,
OP-4 SWAPNA RATHOD, D/o. CHAMPATH RAO R, aged about 38 years, Occ: Hindi Pandit, Gr-II, ZPSS-Donthanpally, Mdl: Utnoor, R/o. H.No 1-84, Salaithanda, Sydupura, Adilabad, Dist : Adilabad, TELANAGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 270 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
MOHD NADEEM & Others .... Opponents

To,
OP-1 NADEEM MOHAMMAD, S/o. ZAMEERUDDIN, aged about: 33years, Occ:Business, R/o. H.No.4-6-108/12, Sanjay Nagar, Adilabad, Dist: Adilabad, TELANGANA.
OP-2 SHABEER AHMED SHAIK, S/o. JALEEL AHMED, aged about 33 years, Occ:Police Constable-741 Ar Adilabad, R/o. H.No:4-6-539, Sanjaynagar, Adilabad, Dist: Adilabad,TELANGANA.
OP-3 ARSHAD MOHAMMED, S/o. ASLAM MD, aged about 32 years, Occ: Police Constable-5381 Spl. Party Adilabad, R/o. H.No.4-6-108/16, Sanjaynagar, Adilabad, Dist: Adilabad, TELANGANA.
OP-4 ZAFAR SYED, S/o. PASHA SYED, aged about 30 years, Occ: Business, R/o. H.No.2-3-84, Khanapur Street, Adilabad,Dist: Adilabad, TELANGANA.
OP-5 ZAMEER KHAN ., S/o. JALEEL KHAN ., aged about 25 years, Occ: Business, R/o.H.No.2-3-46, Khanapur Street,Adilabad, Dist: Adilabad, TELANGANA.
OP-6 ZAMEERODDIN MOHAMMAD, S/o. MURANODDIN MD, aged about 64 years, Occ: ., R/o. H.No.4-6-108/12, Sanjay Nagar, Adilabad, Dist: Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 257 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
SUNIL RAJ MADDELA, & Others .... Opponents

To,
OP-2 Ram Reddy Vempati, S/o. Jampa Reddy aged about 38 years, Occ: Line Inspector,T.S.N.P.D.C.L, A.A.E/OP/ Talamadugu, R/o. H.No:3-369/5, Gollawada, Dist : Mancherial, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 273 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
SANTHOSH RAMTAKE & Others .... Opponents

To,
OP-3 DINAKAR MUNESHWER, S/o. LAXMAN, aged about 32 years, Occ: Police Constable-2304, AR Adilabad, R/o. H.No. 1-22,Vill: Malyal, Mdl: Echoda, Dist: Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 267 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
MANOJ TADAVA & Others .... Opponents

To,
OP-4 MANOJ TADAVA, S/o. DEVI CHAND, aged about: 38years, Occ: Pro. Natraj Tea Canteen Bukthapur Dist. Adilabad, R/o. H.No. 4-5-141, Bhukthapur , Adilabad, Dist: Adilabad,TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 261 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
RAJU GANAPATHIWAR & Others .... Opponents

To,
OP-1 RAJU GANAPATHIWAR, S/o. GANESH, aged about: 30years, Occ: BUSINESS EXECUTIVE, KCK ADILABAD, R/o. 3-57, VILL : BELGOAN, MDL : JAINATH, ADILABAD,TELANGANA.
OP-4 GANESH GANAPATHIWAR, S/o PEDABHUMARAJU, aged about 50 years, Occ:FORMER, R/o. H.NO 3-57, VILL : BELGOAN, MDL : SIRSANA, ADILABAD, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 240 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
SRINIVAS RANGINENI & Others .... Opponents

To,
OP-3 JAGADISH GADHARI, S/o ADINATH, aged about 38 years, Occ: Junior Asst. Land & Survey Department Nirmal Dist. Nirmal., R/o. H.No. 1-4-244, Shanthinagar, Adilabad, Dist. Adilabad, Telangana.
OP-4 MOHAN LAL RUPAWATH, S/o THUKARAM, aged about 35 years, Occ: SA ZPSS Lakkaram Mdl. Utnoor Dist. Adilabad., R/o. H.No. 1-3, Vill. Venkatapur, Mdl. Neradigonda, Dist. Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 274 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
SANTOSH KUMAR BEJJANKI & Others .... Opponents

To,
OP-1 SANTHOSH KUMAR BEJJANKI, S/o. RADHA KISHAN, aged about: 41years,Occ: Jr. Asst., Dist. Cooperative Office, Dist: Komaram Bheem (Asifabad), R/o. LIG-235 Zone-2, New Housing Board Colony, Battisawargoan, Dist. Adilabad,TELANGANA

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 242 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal ..... Disputant
And
ANIL SINGH THAKUR, & Others .... Opponents

To,
OP-1 ANIL SINGH THAKUR, S/o. PRUTHVI RAJ SINGH, aged about: 28years, Occ:Business, R/o. H.No.4-1-98/57, Rama rao bagh, Nirmal, Dist: Nirmal, TELANGANA.
OP-4 LAXMAN THOTA, S/o. LASMANNA, aged about 36 years, Occ: Business, R/o.H.No. 6-4-70, Dyagawada, Nirmal, TELANGANA.
OP-5 AVINASH BABU CHITHARLA, S/o. BHOJANNA, aged about 26 years, Occ: Police Constable-3403 Spl Party - Adilabad, R/o. H.No. 5-5-27/32, Gandhinagar, Nirmal,TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Nirmal

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 256 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
MAHENDER RATHOD, & Others .... Opponents

To,
OP-1 MAHENDER RATHOD, S/o. NAM DEV, aged about: 33years, Occ: LIC Agent, LIC OF India, R/o. H.No 6-95, Vill. Yenda, Mdl. Utnoor, Dist:Adilabad, TELANGANA.
OP-2 RAJESH JADHAV, S/o. VENKAT RAO, aged about 33 years, Occ: S.G.T-G.A.H.S (Girls) Jhari Mdl: Kerameri, R/o. 5, Vill. Yenda, Mdl. Utnoor, Dist:Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 262 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad ..... Disputant
And
VINOD THOTA & Others .... Opponents

To,
OP-1 VINOD THOTA, S/o. RAMULU, aged about: 30years, Occ: Pvt. Employee, R/o. H.No. 1-121, Vill. Laxmipur, Mdl. Jainath, Dist. Adilabad, TELANGANA.
OP-3 SANDEEP POLLPELLYWAR, S/o ANAND RAO, aged about 32 years, Occ: Pro.Lenox Tailoring Adilabad., R/o. H.No. 3-4-110, Tatiguda, Kranthinagar, Dist. Adilabad,TELANGANA.
OP-5 RAMULU THOTA, S/o ELLANNA, aged about 54 years, Occ: Daily Labour, R/o.H.No. 1-121, Vill. Laxmipur, Mdl. Jainath, Dist. Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 10-02-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
మంగళవారం 24 జనవరి 2023

డిగ్రీ కళాశాలలో నేతాజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో నేతాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగ్రామ్ పాల్గొని, నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్య్రం కోసం నేతాజీ త్యాగల గురించి వర్ణించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్.సంతోష్ కుమార్, నర్సింగ్ రావు, విజయకుమార్, రాజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అశ్రఫ్ అలీ, జ్యోత్స్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శివ పార్వతుల కళ్యాణోత్సవం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయిన బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డిని ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ గణేష్, ఈటెల శ్రీనివాస్, జహీర్, ఓస మల్లేష్, రాజు, రాహుల్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్

నవతెలంగాణ-లక్ష్మణచాంద

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమం అమలు అవుతున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 400 మంది పేషెంట్స్‌కి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరం అయిన వారికి కండ్లఅద్దాలు అందిచడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది కంటి వెలుగు సేవలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. అక్కడ సౌకర్యాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి శ్యామ్ రావ్ రాథోడ్, ఎంపీడీఓ మోహన్, ఎంపీఓ నసీరుద్దీన్, వైద్యధికారి శ్రీకాంత్, వైద్య సిబ్బంది, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

జిల్లాకేంద్రంలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు ప్రవీణ్, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు రవికుమార్ రచించిన అడ్వాన్స్‌డ్ ఇంజనీరింగ్ డ్రాయింగ్ అనే పుస్తకాన్ని ప్రిన్సిపాల్ పి.భరద్వాజ సోమవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ పుస్తకం విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేలా ఉందని కళాశాల సిబ్బంది, ప్రశంసించారు. రచయితలు ప్రవీణ్, రవికుమార్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగాల అధిపతులు రాజ్ కుమార్, నర్సయ్య క్రాంతి కుమార్, రాజన్న, సంగీత, అధ్యాపకులు సురేష్, జ్యోత్స్నారాణి, విజయలక్ష్మి, యశశ్రీ, శ్రీనివాస్, రామేశ్వర్‌రెడ్డి, సుధాకర్, నీల్‌కమల్, హేమలత, సంజయ్ సింగ్, సంతోష్ ఉన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 33 మంది డిబార్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో సోమవారం జరిగిన రెగ్యూలర్ డిగ్రీ పరీక్షల్లో రాష్ట్రంలో 34 మంది డిబార్ అయినట్టు కేయూ పరీక్షల విభాగం అదనపు అధికారి డా. నరేందర్ తెలిపారు. ఇందులో ఉట్నూర్ మండల కేంద్రంలోని పరీక్షకేంద్రంలో 33మంది ఉన్నట్టు తెలిపారు. ఉట్నూర్ పూలజీ బాబా డిగ్రీ కళాశాలలో 15 మంది, ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 14 మంది, ఉట్నూర్ అజ్మీర రేఖ శ్యామ్ డిగ్రీ కళాశాలలో నలుగురు చొప్పున డిబార్ అయ్యారని తెలిపారు. ఎవరైనా కాపీయింగ్‌కి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-బేల

మండలంలోని సాంగిడి గ్రామం దగ్గర పెన్‌గంగా నది నుండి అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు సోమవారం రెవెన్యూ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుళ్లతో సహా తనిఖీ నిర్వహించగా 07 ట్రాక్టర్లు పట్టుబడినట్టు తహసీల్దార్ బడాల రాంరెడ్డి తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించడానికి ప్రయత్నించగా 06 ట్రాక్టర్లను తీసుకొని పారిపోయినట్లు తెలిపారు. 01 ట్రాక్టర్ మాత్రమే పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్టు తెలిపారు. పారిపోయిన ట్రాక్టర్ల గురించి ఆర్‌టీఓ ఆదిలాబాద్ రిపోర్ట్ పంపి తగు చర్యలకు నివేదించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా బేల ఇతర చుట్టూ పక్కల మండలంలో ట్రాక్టర్ యజమానులు పెన్‌గంగా నది నుండి ఇసుక తీసికొనడానికి అనుమతి లేదని అన్నారు. ఇక ముందు ఎవరు కూడా బేల మండలంలోని పెన్‌గంగా నది పరివాహక గ్రామాల నుంచి ఇసుక అక్రమంగా తరలించవద్దని హెచ్చరించారు.

దినసరి కార్మికుల దీక్షల విరమణ

నవతెలంగాణ-ఉట్నూర్

ఐటీడీఏ పరిధిలో దినసరి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో ఐటీడీఏ ముందు చేస్తున్న దీక్షలను జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్థన్ ఆధ్వర్యంలో సోమవారం విరమింపజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ సమస్యల సాధనకై 77 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేశారని అన్నారు. దినసరి కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దినసరి ఉద్యోగులు తిరిగి మళ్లీ వీధుల్లోకి చేరాలని జెడ్పీ చైర్మెన్ కోరారు. ఆయన వెంట ఐటీడీఏ పాలకమండలి చైర్మెన్ కనక లక్కేరావు, ఐటీడీఏ డీడీ దిలీప్ కుమార్, నాయకులు తిరుపతి, సుమన్ బాయి, ఐటీడీఏ దినసరి కార్మికుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి రాజన్న, జిల్లా అధ్యక్షుడు నజీర్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో పోలీసులు

నవతెలంగాణ-నిర్మల్

పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రజలకు సేవ చేయడంలో జిల్లా పోలీసులు ముందుంటారని ఎస్పీ సీహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీకి తెలియజేసి అర్జీలను అందజేశారు. ఎస్పీ సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం ఉంటుందన్నారు. ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని, అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని అన్నారు. లేదా జిల్లా వాట్సప్ నెంబర్.8712659599కు సమాచారం తెలియజేయాలని అన్నారు.

మనస్తాపానికి గురై బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జీవితంపై విరక్తి చెంది, మనస్థాపానికి గురై ఓ బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఆదిలాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీకి చెందిన నరేందర్ ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నారు. పట్టణంలోని నేతాజీ చౌక్‌లో ఓ ప్రింటింగ్ ప్రెస్‌పైన అద్దెకు ఉంటున్న నరేందర్ గతంలో ఆదిలాబాద్ శివాజీచౌక్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఉద్యోగం చేసిన ఆయన ఇటీవల హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లాడు. అయితే ఆదివారం రాత్రి గదిలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోస్టుమార్టం నిమిత్తం సోమవారం రిమ్స్‌కు తరలించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యల కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నట్టు వన్ టౌన్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ అశోక్ తెలిపారు.

నాగోబా దర్బార్‌కు మంత్రుల రాకా

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని నాగోబా దర్బార్‌కు మంగళవారం రాష్ట్ర గిరిజన, మహిళా శిశుసంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు రాష్ట్ర దేవాదాయ, అటవీ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హజరవుతున్నారని ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మతోన్మాద మూక దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్



భౌతికవాదులు, హేతువాదులు, నాస్తికులపై మతోన్మాద మూక దాడులను అరికట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బావ ప్రకటన స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కలెక్టర్ చౌక్ వరకు ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన బావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకోవడం కోసం కమ్యూనిస్టు పార్టీలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, సామాజిక సంఘాలు, ఆదివాసీ సంఘాలు, మహిళా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బహుజన సంఘాలతో కలిసి భావ ప్రకటన స్వేచ్ఛ వేదికను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును కాపాడుకోవడం కోసం ఆ



సంఘాలు పార్టీలు సమిష్టిగా పనిచేస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛగా మాట్లాడలేని పరిస్థితి దాపురించిందని భావ ప్రకటన స్వేచ్ఛతో మాట్లాడిన వారిపై మూకదారులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల మల్లికార్జున్ అనే సైన్సు ఉపాధ్యాయుడిపై జరిగిన అమానుష దాడిని ఉదాహరిస్తూ మండిపడ్డారు. సదరు ఉపాధ్యాయుడు గతంలో ఓ ఉత్సవానికి చందా ఇవ్వలేదనే అక్కసుతో దాడికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన బావ ప్రకటన స్వేచ్ఛకు ప్రమాదం వాటిల్లిందని మూఢనమ్మకాలపై స్పందించిన ఉపాధ్యాయుల పైనా దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. నిజామాబాద్ ఘటనలో బాధ్యులైన దుండగులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పూసం సచిన్ పాల్గొన్నారు.

విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



నాణ్యమైన విద్యా భోధన అందిస్తూ అన్ని వసతులను సమకూరుస్తున్న నేపథ్యంలో విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలని ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎస్టీ స్టడీ సర్కిల్, కోచింగ్ సెంటర్‌ను మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. కోటి యాభై లక్షల రూపాయల ఎస్టీ, ఎస్డీఎఫ్ నిధులతో భవనాన్ని అన్ని వసతులతో నిర్మించడం జరిగిందని అన్నారు. సీఎం కేసీఆర్ ఆదిలాబాద్ పర్యటన సమయంలో నిధులను మంజూరు చేయగా, విద్యార్థుల సౌకర్యార్థం భవనాన్ని సకల హంగులతో నిర్మించడంతో, విద్యార్థుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ముందుగా శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి, స్థానిక సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్టీ విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి, వివిధ రంగాల్లో ఉన్నతంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుంటూ, విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. గ్రామాల్లోని చిన్నారులకు ఆదర్శంగా నిలిచేలా ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. అన్ని వసతులతో భవనాన్ని నిర్మించిన నేపథ్యంలో ఇక్కడి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని సత్ఫలితాలు సాధించాలన్నారు. మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా భోధన అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎస్టీ, ఎస్డీఎఫ్ నిధులతో భవన నిర్మాణాన్ని పూర్తి వసతులు, సౌకర్యాలతో పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, నాయకులు మిషు, పండ్ల శీను పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో గుంటూరు రైతుల ఆందోళన

- వ్యాపారి ఇంటి ముందు బైటాయించిన రైతులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ఓ వ్యాపారి ఇంటి ముందు సోమవారం గుంటూరు రైతులు బైటాయించారు. అమరావతి రాజధాని కోసం భూములను త్యాగం చేసిన ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి రైతులు ఆదిలాబాద్ వ్యాపారిని నమ్మి మోసపోయినట్టు పేర్కొన్నారు. అమరావతి కోసం భూములు అమ్మగా వచ్చిన సొమ్ము సైతం రైతులకు దక్కకుండా పోయింది. అమరావతికి భూములు ఇచ్చిన గుంటూరు జిల్లా లింగాపూర్ రైతులు పలువురు ఓ వ్యాపారిని నమ్మి భూములు ద్వారా వచ్చిన సొమ్మును చేతిలో పెట్టగా సదరు వ్యాపారి చేతులెత్తేయడం సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా అమరావతి మండలం లింగాపూర్‌కు చెందిన పలువురు రైతులు రాజధానికోసం భూములు ఇవ్వడంతో వచ్చిన డబ్బులను మధ్యవర్తి ద్వారా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ జిన్నింగ్ వ్యాపారికి రూ.6 కోట్ల మేర అప్పులిచ్చారు. 2021లో గ్రామానికి చెందిన 32 మంది రైతులు ఒక్కొక్కరు రూ.20 నుంచి రూ.50 లక్షల మేరకు అప్పులు ఇచ్చారు. తీరా సదరు వ్యాపారి సొమ్ము తిరిగి ఇచ్చేందుకు రేపు మాపు అంటూ తిప్పుకోవడంతో లబోదిబో మంటూ వ్యాపారి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. తమ దగ్గర డబ్బులు తీసుకుని తిరిగి చెల్లించడం లేదని ఆరోపిస్తూ వ్యాపారి ఇంటి ముందు బైటాయించారు. 30 మంది రైతుల వద్ద రూ.6 కోట్లు డబ్బులు తీసుకొని మోసం చేశాడని బాధిత రైతు నాగార్జున వాపోయారు. పలుమార్లు సంప్రదించినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించేంతవరకు ఆందోళనను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



ఇండ్లు లేని నిరుపేద మున్నూరు కాపు కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ కొండ గంగాధర్ ఆధ్వర్యంలో దాతలు మానవతా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యురాలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. ఆదిలాబాద్ మండలంలోని యాపల్‌గూడ గ్రామంలోని ఆరుగురు మున్నూరు కాపు నిరుపేద కుటుంబాలకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆదిలాబాద్ మండల ఎంపీపీ గండ్రత్ రమేష్, మాజీ జెడ్పీటీసీ కొండ గంగాధర్, మున్నూరు కాపు కులస్తులతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గండ్రత్ సుజాత మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని అన్నారు. మున్నూరుకాపు కులస్తుల్లోని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆలోచన కొండ గంగాధర్ ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ కౌన్సిలర్ రఘుపతి, కాంగ్రెస్ పార్టీ తాంసి మండల అధ్యక్షుడు కౌడాల సంతోష్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కాళ్ల విఠల్, జనరల్ సెక్రటరీ కలాల శ్రీనివాస్, కోశాధికారి కైపెల్లి జైపాల్, కస్తాల అరుణ్, దండు మధుకర్, గ్రామస్తులు హరిగెల కిష్టయ్య, కొప్పుల చిన్న భూమన్న, భాస్కర్, ఆరే రాజన్న, దారుట్ల సందీప్, గంట జైరామ్ పాల్గొన్నారు.

వసంత పంచమి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో వసంత పంచమికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ విజయ రామారావు, ఆలయ స్థానాచార్యుడు ప్రవీణ్ పాఠక్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు వేడుకలు కొనసాగనున్నాయని పేర్కొన్నారు. భక్తులకు ప్రత్యేక అక్షరాభ్యాస దర్శన క్యూలైన్లు నిర్మించి, గర్భాలయంతో పాటు ఆలయన్నీ విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించామని అన్నారు. అక్షరభ్యాస పూజలను తెల్లవారుజామున మూడు గంటల నుండి ప్రారంభిస్తామని తెలిపారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకోని ఆలయానికి దూరంగానే వాహనాల పార్కింగ్ స్థలాలను కేటాయించామని తెలిపారు. గతంలో జరిగిన ఉత్సవాల్లో భక్తులకు ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకోని ఈసారి ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దర్శన అక్షరాభ్యాస క్యూ లైన్‌లలో ఎదురు చూసే భక్తులకు, వారి పిల్లలకు పండ్లు, పాలు, బిస్కెట్లను దాతల సహాయంతో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అమ్మవారి జన్మదినమైన వసంత పంచమిని పురస్కరించుకోని చిన్నారులకు అక్షరశ్రీకార పూజలు జరిపించేందుకు భారీ సంఖ్యలో భక్తులు బాసర పుణ్యక్షేత్రానికి తరలివస్తారని అన్నారు. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలి రానున్న నేపథ్యంలో మూడు చోట్ల అక్షరశ్రీకార పూజలు జరిగేలా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మూడు రోజుల వేడుకల్లో చివరి రోజు గురువారం వసంత పంచమి సరస్వతీ అమ్మవారి జన్మదినమైన రోజు రాష్ట్ర ప్రభుత్వం తరపున సరస్వతీ అమ్మవారికి అఖిల భారతీయ పద్మశాలి సంఘం వారు చేనేత మగ్గంపై తయారుచేసిన పట్టువస్త్రాలను మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమర్పిస్తారని పేర్కొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

ఉత్సవాల ఏర్పాట్ల పనులను ఆలయ ఈఓ విజయరామారావు ముథోల్ సీఐ వినోద్ రెడ్డి, బాసర ఎస్సై మహేష్ పరిశీలించారు. క్యూలైను, అక్షరశ్రీకార మండపాలు పర్యటిస్తూ ఆలయ సిబ్బంది అప్రమత్తం చేశారు. సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఆలయ ఏఈఓ సుదర్శన్‌గౌడ్, ఆలయ చైర్మన్ శరత్ పాఠక్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పండితులకు ఉద్యోగోన్నతి కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పండితులకు ఉద్యోగోన్నతి కల్పించాలని పండిత, పీఈటీ జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ దేవిదాస్, పొచ్చన్న అన్నారు. సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి భాషా పండితులు, పీఈటీలు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. దశాబ్దాలుగా భాషా పండితులతో గత ప్రభుత్వాలు స్కూల్ అసిస్టెంట్ పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రపంచ తెలుగు మహాసభల్లో పండితుల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. హామి అమలుకై భాషా పండితులను అప్‌గ్రేడ్ చేస్తూ అనేక జీఓలు ఇచ్చారని పేర్కొన్నారు. ఆ జీఓలపై కోర్టు కేసు నెపం చూపిస్తూ నేడు అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతి కల్పిస్తున్నారని అన్నారు. భాషా పండితులకు మాత్రం కోర్టు కేసు అంటూ తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. సీఎం హామీ నెరవేరాలంటే, హైకోర్టు తుది తీర్పుకు లోబడి 110 జీఓ ఆధారంగా పండిత పీఈటీలకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వవచ్చని పేర్కొన్నారు. రాబోతున్న షెడ్యూల్లో పండితులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భాషా పండితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా పండిత జేఏసీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి సోమ శ్యామ్ సుందర్ రెడ్డి, సత్యనారాయణ, విలాస్, రమేష్, రవీంద్ర గౌడ్, హరిచంద్, జావిద్ అలీ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట కుటుంబ సభ్యులతో స్టాఫ్ నర్సుల నిరసన

నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులకు గత 8 నెలల పెండింగ్ వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ వసంతరాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమె తన భర్త కాంగ్రెస్ నాయకులు భూపెల్లి శ్రీధర్, తమ ఇద్దరు పిల్లలతో కలిసి నిరసన చేపట్టారు. వేతనాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రిమ్స్ డైరెక్టర్‌కు పలు మార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కాకుండా అనర్హులకు ఇస్తున్నారని జైనథ్ మండలం గూడ గ్రామస్థులు వాపోయారు. ఈ విషయమై సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత మూడు సంవత్సరాల నుండి అందులో ఉంటున్నామని, ఇప్పుడెమో వెళ్లి పొమ్మంటున్నారని అన్నారు. స్థానిక సర్పంచ్ వాళ్లకి ఇష్టం వచ్చిన వాళ్లకు డబ్బులు ఇచ్చిన వాళ్లకు ఇండ్లను కేటాయిస్తున్నారని వాపోయారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని స్వర్ణ గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాందేడ్ జిల్లా బొకర్ తాలుకాకి చెందిన కొర్డెవార్ కృష్ణ(24) ఆదివారం తన స్నేహితుని ఫంక్షన్ కోసం మండలంలోని అడెల్లి పోచమ్మ దేవాలయానికి వచ్చారు. ఫంక్షన్ ముగించుకొని ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణంలో మరో స్నేహితుడు అభిలాష్(24) కలిసి వెళుతుండగా రోడ్డు మూలమలువద్ద చెట్టుకు ఢీ కొట్టారు. దీంతో ఇరువురికి గాయాలు అయ్యాయి. వెంటనే నిర్మల్ ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు ఒకరైన కృష్ణను మెరుగైన వైద్యం కోసం నాందేడ్‌కు వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విఠల్ నాయక్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-నార్నూర్

విఠల్ నాయక్ సేవలు మరువలేనివని జెడ్పీచైర్మెన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. సోమవారం మృతుడి స్వగృహంలోని నిర్వహించిన తెరివి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని తాడిహత్నూర్ గ్రామానికి చెందిన విఠల్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారని అన్నారు. ఆయన గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రమేష్ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ ఇన్‌ఛార్జి గణేష్ రాథోడ్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ ఆడే సురేష్, సీనియర్ నాయకులు రెడ్డి జాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌తో పాటు కారొబారి, నాయక్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుర్గం కళావతి మాట్లాడుతూ కేజీబీవీలలో రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను అమలు చేయకుండా వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ, శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం దేనిని అమలు చేయకుండా, కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేజీబీవీ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సుల్తానా, జిల్లా నాయకులు సునీత, ప్రేమల, రజిత, శ్రీవేజ, వీణ, వందన, చాంగున, జ్యోతి ఉన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-గుడిహత్నూర్

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ అన్నారు. సోమవారం మండలంలోని కొల్హారి, గుడిహత్నూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను ఆయన సందర్శించి, పరిశీలించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అద్దాలు పంపిణీ చేశారు. అయన వెంట మెడికల్ ఆఫీసర్ శ్యాం సుందర్, ఆప్టోమెట్రిక్స్ రాథోడ్ శిల్పా, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ అన్నపూర్ణ ఉన్నారు.

కబడ్డీ పోటీల విజేత కాగజ్‌నగర్ జట్టు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలో అన్నరం భీమయ్యక్ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవ నిర్వాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో కాగజ్‌నగర్ జట్టు విజేతగా నిలిచింది. విజేతకు రూ.8 వేల నగదు బహుమతి, రెండవ స్థానం వాంకిడి మండలం గోయగాం జట్టుకు రూ.6వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భీమేష్ మాట్లాడుతూ మొత్తం 10 జట్లు పోటీలో పాల్గొన్నాయని తెలిపారు. గెలుపొందిన ద్వితీయ స్థానం పొందిన జట్లకు నగదు పురస్కారం ఎంపీపీ మల్లికార్జున్ సౌజన్యంతో అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇదులవాడ ఉప సర్పంచ్ చిలుకూరి సతీష్, ఎంపీటీసీ రమేష్, నాయకులు మారిశెట్టి కాశన్న, బాల్దరపు మదు, చిలుకూరి తిరుపతి, గడ్డల శ్రీశైలం, బోయిని తిరుపతి, తన్నీరు నారాయణ, భీమయ్య, కౌతం రాజేందర్, మల్లేష్, వెంకటేశం, ఎలుగుల సతన్న, గుడి పూజారి ఆత్రం పావుగ పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-మంచిర్యాల

వైద్య విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నవీన్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల విషయంలో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రెండవ ఏఎన్ఎం విషయంలో నిర్లక్ష్య ధోరణి ప్రభుత్వం విడాలని కోరారు. పెండింగ్ ఏరియర్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బోనగిరి పద్మ, ఉపాధ్యక్షులుగా కుమార్, ప్రధాన కార్యదర్శిగా మౌలాలి తోపాటు కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, నాయకులు మంజుల, సత్యవతి, తులసి, పద్మ, రాజకుమారి, సుగుణ, మాధవి, గాయత్రి పాల్గొన్నారు.

ప్రజావాణికి హాజరుకాని అధికారులకు నోటీసులు ఇవ్వండి

- మంచిర్యాల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

నవతెలంగాణ-జైపూర్

ప్రజల సమస్యలు పరిష్కారానికి ఏర్పాటు చేస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో డీఎల్పీఓ ప్రభాకర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు 12 మంది ప్రజావాణికి హాజరు కాకపోవటంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణికి గైరాజరైన అధికారులకు నోటీసులు ఇవ్వాలని అక్కడే ఉన్న డీఎల్‌పీఓ ప్రభాకర్ రావుకు ఆదేశించారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను స్థానికంగా పరిష్కరించడం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో గల ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. కంటి పరీక్షల కోసం వచ్చిన వారికి వైద్య సేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించిన వారికి అదనపు కలెక్టర్ చేతుల మీదుగా కంటి అద్దాల అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ అనిల్ కుమార్, స్థానిక వైద్యాధికారి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సంస్కృతీ సాంప్రదాయాలకు పెద్ద పీట

నవతెలంగాణ-కెరమెరి

సంస్కతి, సంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠవేస్తోందని జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మీ అన్నారు. సోమవారం ముకద్ధంగూడ గ్రామ సమీపంలోని లోనిదట్టమైన అడవుల మధ్య కోలువైన జంగుబాయి పుణ్యక్షేత్రాన్ని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. పుణ్యక్షేత్రంలోని గుహ లోపల జంగు బాయి దేవతకు నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసుల సంస్కతి, సంప్రదాయాలు ఏంతో గోప్పవన్నారు. ఆదివాసుల పుణ్యక్షేత్రమైన జంగుబాయి పుణ్యక్షేత్రం అతిపవిత్రమైనదని తెలిపారు. పుణ్యక్షేత్రం అభివద్ధికి తెలంగాణ ప్రభుత్వం తరుపున జంగుబాయి జాతర దర్బార్ నిర్వహణకు ప్రతి ఏడాది రూ.10 లక్షల గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాధవరావు, జడ్పీటీసీ సెద్మకి ద్రుపతబాయి గేడం లక్ష్మణ్, పెందోర్ మోహన్, పూసం మారు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేతగా ప్రెస్ జట్టు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లి క్రీడా మైదానంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ప్రెస్ జట్ల మధ్య సోమవారం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో కాసిపేట ప్రెస్ చట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీలను తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీఓ ఎంఏ అలీం, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పుస్కూరి విక్రం రావులు ప్రారంభించారు. ఈ టోర్నీలో అధికారుల జట్టు, సర్పంచుల జట్టు, ఉప సర్పంచుల జట్టు, ప్రెస్ జట్టు మొత్తం నాలుగు జట్లు క్రికెట్ పోటీల్లో పాల్గొన్నాయి. ముందుగా సర్పంచుల జట్టు, ప్రెస్ జట్టు తలపడగా ప్రెస్ జట్టు విజయం సాధించింది. అనంతరం అధికారుల జట్టు, ఉప సర్పంచ్ల జట్టు తలపడగా ఉప సర్పంచ్ల జట్టు గెలిచింది. రెండు జట్లలో వేరువేరుగా గెలిచిన ఉప సర్పంచు టీం, ప్రెస్ టీం ఫైనల్ మ్యాచ్ ఆడారు. హోరా హోరీగా సాగిన మ్యాచ్‌లో ప్రెస్ జట్టు కెప్టెన్ చెట్టి శ్రీధర్ నేతృత్వం వహించారు. రన్నర్‌గా కెప్టెన్ బోయిన తిరుపతి నేతృత్వం వహించిన ఉప సర్పంచు టీం నిలిచారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

మంచిర్యాల : మధ్యాహ్న భోజన పథకంకు సంబందించిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు స్థానిక తాపీ మేస్త్రి భవనం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన వేతనాల జీఓను విడుదల చేయాలని, కోడి గుడ్డును ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. సబ్సిడీకి గ్యాస్‌ను అందించాలని, వంట పాత్రాలు, వంట గదులు నిర్మించాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచి, నాణ్యమైన బియ్యన్ని పంపిణి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, దాగం రాజారాం, జిల్లా సహాయ కార్యదర్శి రబియా, లక్ష్మి, రవళి, కరీనా, కళావతి, భాగ్య సునీత, పద్మ, మంగమ్మ, మానస, తిరుపతి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నస్పూర్ : బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, సందేశాత్మక నినాదం పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి సోమవారం తన కార్యాలయంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వ్యాసరచన పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలలో ఉద్యోగులు సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గు నాణ్యత గురించి, సంస్థ గురించి వివరించడం చాలా సంతోషకరమైన విషయమని, సింగరేణి సంస్థ నాణ్యత విషయంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అలాగే జనవరి 24వ తేదీన సింగరేణి గెస్ట్ హౌస్ లో బొగ్గు నాణ్యత వారోత్సవాల ముగింపు కార్యక్రమము ఉంటుందని, దీనిలో సంస్థ డైరెక్టర్లు పాల్గొంటారని వారితోపాటు బొగ్గు వినియోదారులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి గాజ కుమార స్వామి(కోల్ కట్టర్), రెండవ బహుమతి నామిళ్ళ దినేష్ (ట్రామర్) గెలుపొందగా సందేశాత్మక నినాదం విభాగంలో మొదటి బహుమతి చందా ప్రవీణ్ (హెడ్ ఓవర్మేన్), ద్వితీయ బహుమతి మార్త హరికృష్ణ(జనరల్ మజ్దూరీర్) కన్సోలేషన్ ప్రైజ్ శీలోజు ఆంజనేయ చారి, (ఎస్ఆర్పి సిహెచ్పి ఎంవి డ్రైవర్) గెలుపొందారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, డీజీఎం పర్సనల్ పి.అరవింద రావు, క్వాలిటీ మేనేజర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్కే5 గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

మంచిర్యాల : ప్రజా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠ వేస్తోందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీ లేని పాలన అందిస్తున్నారని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకం వస్తున్నదనీ వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వార్డు కౌన్సిలర్ బుద్దార్తి సతమ్మ రామచందర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో ఆదాయం

కోటపల్లి : చెన్నూర్ మండలంలోని అశ్వద్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ నాగభూషణం, కార్యదర్శి సత్యనారాయణ ప్లాస్టిక్ వ్యర్థాలతో రూ.1270 సమకూర్చి మండలంలోని గ్రామ పంచాయితీలకు ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ గ్రామ పంచాయితీ అభివృద్ధికి పాటుపడుతున్నట్టు తెలిపారు. సోమవారం పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్ధన్ని అమ్మిన సొమ్మును గ్రామ పంచాయితీ అకౌంట్‌లో జమ చేసినట్టు సర్పంచ్ తెలిపాడు.

ప్రజాస్వామికవాదులపై దాడులు అరికట్టాలి

- నిజామాబాద్‌లో టీచర్ పై దాడి అమానుషం
- స్వేచ్ఛ జేఏసీ అధ్వర్యంలో మానవహారం



నవతెలంగాణ-మంచిర్యాల

రాష్ట్రంలో అంబేద్కర్ వాదులు, హేతువాదులు, నాస్తిక వాదులు, ప్రజాస్వామిక వాదులపై మతోన్మాద మూకలు చేస్తున్న దాడులను అరికట్టాలని స్వేచ్ఛ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్వేచ్ఛజేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం చేపట్టి నినాదాలు చేశారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయున్ని స్కూలు నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి అవమానించిన నిందితులపై చర్యలు తీసుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిందితులను శిక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. పిల్లలకు శాస్త్రీయ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను ఎలాంటి అధికారం లేని మూకలు దాడి చేసి పాఠ్యాంశాలపై నిలదీయడాన్ని వాళ్లు ఖండించారు. మూకలుగా ఏర్పడిన వారు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని అన్నారు. పిల్లలకు శాస్త్రీయ విద్య అందించకపోతే రేపు మూఢత్వం నిండిన సమాజం నిర్మితమవుతుందని హెచ్చరించారు. జరిగిన దాడులు వ్యక్తులపై కాదని అంబేద్కర్ అందించిన రాజ్యాంగంపై జరుగుతున్న దాడిగా దీన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. మనువాద, మతోన్మాదుల మూక దాడులను అరికట్టాలని, మతోన్మాద దుండగులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. మనువాదులు మొక్కే మనుస్మృతిని తిప్పి కొట్టి అంబేద్కర్ రాజ్యాంగమే ఈ రాష్ట్రంలో అమలయ్యేలా ప్రతి ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అంబేద్కరిష్టులు, వామపక్షవాదులు, ప్రజాస్వామిక వాదులందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ఆశయ్య, సీఐటీయూ నాయకులు సంకే రవి, దుంపల రంజిత్ కుమార్, గోమాస ప్రకాష్, సీపీఐఎం న్యూ డెమోక్రసీ నాయకురాలు అందె మంగ, సీపీఐ నాయకులు దేవి పోచయ్య, దళిత బహుజన ఐక్యవేదిక నాయకులు పలిగిరి కనకరాజు, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యదర్శి దూర్కె మోహన్, సమత సైనిక్ దల్ దుర్గం రాం మూర్తి, జన విజ్ఞాన వేదిక నాయకులు ఎడ్ల కిష్టయ్య, దళిత ఫోరమ్ నాయకులు రెడ్డిమల్ల ప్రకాశం పాల్గొన్నారు.

బాబోయ్ కుక్కలు..!

- రెండు రోజుల్లో ఏడుగురికి గాయాలు..పశువులపైనా దాడి
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు
- గ్రామ పంచాయితీ దృష్టిసారించాలని డిమాండ్

నవతెలంగాణ-భీమారం

గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలు ఇప్పుడు ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారుతున్నాయి. విశ్వాసానికి ప్రతీకగా ఉండే శునకాలు మనుషులపై దాడి చేస్తున్నాయి. పలు పశువులను గాయపరుస్తున్నాయి. భీమారం గ్రామ పంచాయితీలో 200 పైబడి ఉంటాయని అంచన. ఈ క్రమంలో సోమవారం మండల కేంద్రంలోని కుమ్మరి వాడలో బుట్టి వెంకటమ్మ, నాంపల్లి సంతు, మరో మహిళతో పాటు లేగదూడ, మేకపై దాడి చేసి గాయపర్చాయి. తువ్వ పోచయ్య అనే పశువుల కాపరి భీమారం ఉర చెరువు సమీపంలో గేదెలను మేపుతుండగా ఒక కుక్క అతనిపై దాడి చేసి అతి దారుణంగా గాయపరిచింది. ఏకంగా అతడి కుడి చేతి బొటన వేలును కొరికేసింది. దీంతో గమనించిన తోటి కాపరులు కుక్కను చదరగొట్టి అతడిని ప్రాణం కాపాడి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా గత ఆదివారం పోలీస్‌స్టేషన్ సమీపంలోని కొత్తగూడెంలో ముగ్గురు పిల్లలతో పాటు 5 పశువులపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఇలా





గత రెండు రోజులుగా వరుస ఘటనలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గాయపడిన వారు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మండల పశువైద్యాధికారి రాకేష్‌శర్మ సోమవారం పశువులకు టీకాలు వేశారు. పంచాయతీ అధికారులు ప్రత్యేక చొరువ తీసుకొని కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నాయి.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

నవతెలంగాణ-నస్పూర్



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పనిచేస్తుందని గడపగడపకు పీఎస్ఆర్ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. సోమవారం ఆర్కే6 కొత్త రోడ్‌లో గడపగడపకు పీఎస్ఆర్(హత్ సే హాత్ జోడో అభియాన్) కార్యక్రమాన్ని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం వార్డుల్లో గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గెలుపు ఓటములతో పని లేకుండా అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నారని వివరించారు. కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. దేశాన్ని సమైక్యంగా ఉంచాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టారని తెలిపారు. ఆయనకు మద్దతుగా హాథ్ సే హాథ్ జోడో అనే నినాదంతో ప్రజల వద్దకు చేరువవుతున్నట్లు ఆమె వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం తెలంగాణలో దోపిడీ వ్యవస్థ పెరిగిపోయిందని సురేఖ ఆరోపించారు. సమైక్యపాలనలో కంటే తెలంగాణ రాష్ట్రంలో అక్రమాలు అవినీతి పెరిగిపోయిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో 5వవార్డు ఇన్‌చార్జి అంగడి రాజేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు, కౌన్సిలర్లు సీపతి సుమతిమల్లేష్, బొద్దున సంధ్యారామమూర్తి, తెనుగు లావణ్య దేవేందర్, గెల్లు రజితమల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుదరి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు నరిగే నరేష్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్ట యశోద, నాయకులు కలవేణి శ్యామ్, భీమ్ రవి, కురిమ్మిల్ల మహేష్, వనపర్తి రాజేష్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా బొమ్మల కొలువు

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని ఆస్కర్ క్లబ్‌లో సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపరాణి దేవేందర్ ఆధ్వర్యంలో సోమవారం బొమ్మల కొలువు కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్) చంద్రశేఖర్ సతీమణి పల్లవి జ్యోతి ప్రజ్వలన చేసి బొమ్మల కొలువును ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాన్ని తలపించేలా ఏర్పాటుచేసిన మంచె వెదురు బొంగుల గుడిసెలు, వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బొమ్మల కొలువులో రూపాలను చూసి పల్లవి చంద్రశేఖర్



డైరెక్టర్(ప్రాజెక్టు) శారద బలరాం నిర్వాహకులను అభినందించారు. అనంతరం లేడీస్ క్లబ్ సభ్యుల సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాంపు వాక్ అలరించాయి. ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అతిథులుగా హాజరైన కళ్యాణ్ శ్రీనివాస్, రాధాకుమారి సంజీవ్‌రెడ్డి, శ్రీదేవి వెంకటేశ్వర్‌రావు, లక్ష్మీ స్వరాజ్యం సూర్యనారాయణ రాజు, మిమ్మి గ్యాస్ ఆనంద్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీఎం దేవేందర్, లలిత గుప్తా, పద్మ తిరుమలరావు, హిత్తేశ్ ఏకె గుప్తా, అంజు రాథోడ్, విజయ్‌సింగ్ ఇంద, లీలా ఉమాకాంత్, శాంతి సతీష్‌బాబు, భారతి శ్రీనివాస్‌రావు, దేవీ రామారావు, లక్ష్మీదేవి చంద్రశేఖర్‌రావు, ధనలక్ష్మి, పద్మ స్వామి పాల్గొన్నారు.

కామనపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కామన్పల్లి గ్రామంలో సోమవారం జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతుల ఆవులు గేదెలకు, ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలు చేయడం జరిగిందన్నారు. సుడి పరీక్షలు నిర్వహించి, మేకలు గొర్రెలు కోళ్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. పశు గ్రాసం పెంపకం, జంతు సంరక్షణ పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నరు. కామన్‌పల్లి సర్పంచ్ పేరం మానస శ్రీనివాస్, ఎంపీటీసీ జునుగురి మాదురిసతీష్, తపాల్పూర్ పశువైద్య అధికారి డా.కిరణ్, గోపాల మిత్ర సూపర్వైజర్ రవి, పశువైద్య సిబ్బంది కిషన్, సాగర్, సంజీవ్, రెహమాన్, రాహుల్, రవి, వినోద్ మైత్రి, గోపలమిత్ర రాజన్న పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మున్నూరుకాపు సంగం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం స్థలంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మున్నూరుకాపు సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా మిట్ట వెంకన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరుకాపులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. జిల్లాలో సంఘం భవన నిర్మాణానికి అందరితో కలిసి పనిచేసి భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంగం జిల్లానాయకులు గజ్జి రామయ్య, కలికోట రమణయ్య, కర్నాతం చంద్రయ్య, గడ్డల సురేష్, సదాశివ, అడప సతీష్, వెంకటేశం, జక్కయ్య, మిట్ట తిరుపతి, చిట్ల నారాయణ, శంకర్, శ్రీనివాస్, సోమశేకర్, సంతోష్, దేవేందర్, బొలం వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేతాజీ సుభాస్ చంద్ర బోస్ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని జనకపూర్ లోగల నేతాజీ విగ్రహం వద్ద సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుద్ధి చేసి అనంతరం పూలమాలలు వేసి నివాళ్లు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర మరువలేనిదన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ బ్రిటీషువారి గుండెల్లో రైల్లు పరిగెత్తించిన గొప్ప నేత నేతాజీ అని గుర్తు చేశారు. స్వతంత్ర భారతావని నేడు స్వేచ్ఛావాయువులు పీల్చేలా చేయడానికి సుభాష్ చంద్రబోస్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, గణేష్, నితిన్, నిఖిల్, అంజన్న పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో

ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకల్లో జడ్పీటీసీ నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు లర్పించారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ ప్రసాద్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, మైనారిటీ నాయకులు నిస్సార్, ఎస్సీ, ఎస్టీ జిల్లా కమిటీ సభ్యుడు గోపాల్ నాయక్, సర్పంచ్ తిరుపతి పాల్గొన్నారు.

వరి సాగులో భాస్వరం ఎరువుల వాడకం తగ్గిస్తూ రావాలి

నవతెలంగాణ-జైపూర్

వరి పంటల సాగులో భాస్వరం ఎరువుల వాడకం తగ్గిస్తూ తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మార్క్ గ్లాస్టన్ సూచించారు. సోమవారం మిట్టపల్లి శివారు పంట క్షేత్రాలను పరిశీలించిన ఆయన ప్రస్తుతం పూత దశలో ఉన్న మామిడిలో తేనె మంచు, ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందని అన్నారు. రైతులు చీడల నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వరి పంటను సాగుచేసిన పంట క్షేత్రాల్లో ప్రధానంగా మోగి, పీక పురుగు కనిపించినట్లు తెలిపారు. నివారణ చర్యగా కార్టప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఐదు కేజీలు నాటు వేసిన 20 రోజుల వ్యవధిలో వేయాలని సూచించారు. నారుమడిలో అగ్గి తెగులు కనిపించినట్లయితే ఒక గ్రాము ట్రై సైక్లో జోన్ సైక్లోజోల్ నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. జింకు లోపం గుర్తిస్తే 12 శాతం చిలేటెడ్ జింక్ 100 గ్రాములు ఎకరాకు పిచికారి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ కొమురయ్య రైతులు పాల్గొన్నారు.

సుంగాపూర్ భీమయ్యక్ జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తిర్యానీ మండలం సుంగాపూర్ గ్రామంలోగల కొలం తెగల ఆరాధ్య దైవం భీమయ్యక్ దేవుని జాతర పోస్టర్లను ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జాతర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొలాం తెగ రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భీమ్ రావు, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి రుణాలతో ఆర్థిక పరిపుష్టి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

స్త్రీ నిధి రుణాలతో ఆర్థిక పరిపుష్టి సాధ్యమవుతుందని జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మాలన్‌గొంది గ్రామంలో స్త్రీ నిధి రుణాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీనిధి రుణాల ద్వారా మహిళల ఆర్థిక పరుపుష్టి సాధ్యమవుతుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. పంపిణీలో భాగంగా మొత్తం 15 సంఘాలు, 144 మంది సభ్యులకు రూ.56,00,500 విలువగల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో స్త్రీనిధి జిల్లా మేనేజర్ ఉదయ్ కుమార్, సర్పంచ్ తిరుపతి, శ్రీనివాస్, మండల కార్యదర్శి టేకం పద్మ, ఏపీఎం, ఎస్సీ ఎస్టీ జిల్లా కమిటీ మెంబర్ గోపాల్ నాయక్, మైనార్టీ నాయకులు ముషీర్, నిసార్ పాల్గొన్నారు.

వరకట్న దురాచారాన్ని తరిమేద్దాం

తాండూర్ : సమాజంలో పేరుకపోయిన వరకట్న సాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీడీపీఓ ఉమాదేవి అన్నారు. సోమవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండలంలోని తంగళ్లపల్లి హై స్కూల్‌లో ఎంఈఓ ప్రభాకర్‌తో కలిసి జాతీయ బాలికా దినోత్సవం సంబరాలు నిర్వహించారు. సమాజంలో వరకట్న దురాచారం వల్ల లింగ విభేదాలు ఏర్పడి అవి నేడు తీరని సమస్యగా మారిందన్నారు. ఆడపిల్లలు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాదారం సూపర్ వైజర్ మమత, తాండూర్ స్వరూప రాణి, స్కూల్ టీచర్స్ భాగ్యలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

జన్నారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల కలెక్టర్ భారతి హోళికేరి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పోన్కల్, జన్నారం, ఇంధన్ పల్లి, గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అధికారులు, సిబ్బంది దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుల పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలకు వచ్చే వారికి చేసిన ఏర్పాట్లు బాగున్నాయని సర్పంచి జక్కు భూమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణ రాణి, స్థానిక సర్పంచ్‌లు జక్కు భూమేష్, జన్నారం సర్పంచ్ భూషణ వేణి గంగాధర్‌గౌడ్ ఎంపీటీసీ మహమ్మద్ రియాజుద్దీన్, ఇంధన్ పల్లి సర్పంచ్ కంటెం సునీత శంకర్, ఎంపీటీసీ సాగే శ్రావణి విక్రమ్ పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముల నిర్వహణ పటిష్ట పర్చాలి

ఆసిఫాబాద్ : ఈవీఎం గోదాముల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ రాజేశం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో కలిసి ఈవీఎం గోదాములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్లు సరిగ్గా పనిచేసేలా చూడాలన్నారు. వాటి నిర్వహణ పకడ్బందీగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఇంజనీర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ రాజేశ్వర్, తహసీల్దార్ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

మంత్రి అల్లోల హయాంలో ఆలయాలు అభివృద్ధి

నిర్మల్ : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హయాంలో ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని సోన్ జడ్పీటీసీ జీవన్‌రెడ్డి అన్నారు. సోన్ మండలంలోని న్యూబొప్పారం గ్రామంలో రూ.12 లక్షలతో భీమన్న దేవుని ఆలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో జిల్లాలో ఇప్పటివరకు 600 పైగా ఆలయాలను నిర్మించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకయ్యగారి హరిత, శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అంపోలి కృష్ణప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పాపాయిగారి రామ్‌రెడ్డి, ఎండి. మౌలానా, వీడీసీ రైటర్ బద్దం నవీన్‌రెడ్డి, క్యాషియర్ దేశెట్టి నరేష్ పాల్గొన్నారు.



సింగరేణి ఆస్తిపన్ను పెంపు నోటీసులు జారీ

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి కాలరీస్ ఆస్తి పన్ను పెంపుపై జీఎం సంజీవరెడ్డికి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ సోమవారం నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో నాలుగు గ్రామపంచాయతీలను కలుపుకొని నాలుగు అసెస్మెంట్ మాత్రమే ఉన్నాయని, 10 సంవత్సరాల నుండి మొత్తంగా రూ.50,38,426 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రెవెన్యూ ఆఫీసర్, బిల్ కలెక్టర్లతో సర్వే చేయించి కొత్తగా 1559 అసెస్మెంట్‌లు (సెక్షన్ 92(1) టిఎస్ఎం యాక్ట్ 2019 ప్రకారం) కొత్త అసెస్మెంట్ నెంబర్లు ఇచ్చామని, దానికిగాను రూ.50,38,426 నుండి రూ.3,71,68,554 పెంచడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, పారిశుధ్య కార్మికులకు జీతాలు, పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,85,84,277 వీలైనంత తొందరలో చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఆర్వో సతీష్ ఉన్నారు.

రజకుల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

- రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-మంచిర్యాల



ప్రభుత్వం రజకుల సంక్షేమానికి పెద్దపీట వేసి అధిక నిధులు మంజూరు చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న రజకుల 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని ఎల్టీ 2 నుండి ఎల్టీ 4కు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్లో రజకుల సంక్షేమానికి రూ:2500 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృత్తి నిర్వహణ కోసం మోడ్రన్ దోబీఘాట్లు నిర్మించాలని, వ్యక్తిగత రుణాలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలు, మోడల్ స్కూల్స్ వృత్తి నిర్వహణ పనులు రజక వృత్తిదారులకే అందించడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పయిరాల రాములు, పట్టణ అధ్యక్షులు పారుపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కట్కూరి రాజన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు ముష్కర చందు, కంచర్ల రాజమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తకొండ పోశం, కోశాధికారి ఎన్ పోశం, కనకయ్య, ఎం. అంజయ్య, హనుమంతు, చంద్రగిరి రమేష్, అన్నారపు శంకరయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆడపిల్లలను బతకనిద్దాం..బతుకునిద్దాం

- ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ ఆసిఫాబాద్

ఆడపిల్లలను బతకనివ్వాలని, వారికి బతుకునివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భేటీ బచావో బేటి పడావో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలన్నారు. ఇప్పటికే సమాజంలో ఆడ, మగ అనే బేధాలు తగ్గాయని, ఇది పూర్తిగా రూపుమాపాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలోని కొన్ని వర్గాల్లో ఆడపిల్లల చదువుకు ప్రాముఖ్యత ఇవ్వడం లేదని, ఈ ఆలోచన మార్చుకోవాలని సూచించారు. దీనికోసం ప్రజల్లో ఆడపిల్లల చదువుకున్న ప్రాముఖ్యతను వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సావిత్రి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి మణెమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా భోజన్న

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన దడిగే భోజన్న బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో డబుల్ ఇంజన్ సర్కార్ తేవడానికి రాష్ట్రంలో ఉన్న 50శాతం పైగా బీసీ ప్రజలను ఐక్యం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పలుగుల నరేష్, నర్సాపూర్(జి) మండల అధ్యక్షులు గజ్జరి గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి యాటకార్ల భోజన్న, జిల్లా నాయకులు కొండ మురళిగౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మానిక్‌రావు ఠాక్రే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలంగానే ఉందని, ఏ పార్టీతో పొత్తు పెట్టుకునే ఆలోచనలు లేవని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మానిక్‌రావు ఠాక్రే స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి యావత్మాల్ వెళ్తున్న ఆయన కాసేపు ఆదిలాబాద్‌లో ఆగారు. ఈ సందర్భంగా శాంతినగర్‌లోని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ నివాసానికి వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత పార్టీ నాయకులను పరిచయం చేశారు. అనంతరం వారితో సమావేశమై జిల్లాలో పార్టీ పరిస్థితి, ఈ నెల 26 నుంచి చేపట్టనున్న పాదయాత్రపై చర్చించారు. హాత్ సే హాత్ జోడో యాత్ర సన్నద్ధతపై దిశా నిర్దేశం చేశారు. కేంద్రంలోని బీజేపీతో పాటు రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. బూత్, బ్లాక్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జరిగే పాదయాత్రలు, ఇందు కోసం సిద్ధం చేసిన ప్రణాళిక గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను వంచించేందుకు చేసిన మోసపూరిత వాగ్దానాలను ఎండగడతామన్నారు. 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కేసీఆర్ సర్కార్ పూర్తిగా ఉల్లంఘించిందన్నారు. రాష్ట్రంలో కాలం చెల్లబట్టే జాతీయ రాజకీయాలంటూ బయలుదేరారని విమర్శించారు. వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు కేసీఆర్ ఆడుతున్న ఆడుతున్న కొత్త నాటకమే బీఆర్ఎస్ అన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అల్లోల



నవతెలంగాణ-సారంగాపూర్

జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి మామ బీరవెల్లి గ్రామానికి చెందిన లక్కడీ రాంరెడ్డి(75) శనివారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర దేవాదాయ, న్యాయ, అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సోమవారం కుటుంబాన్ని పరామర్శించారు. రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతి కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మంత్రి వెంట అల్లోల మురళిధర్‌రెడ్డి, అల్లోల గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, మాజీ డీసీసీబీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, అడెల్లి పోచమ్మ ఛైర్మెన్, ఎఎంసి ఛైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాధ భూమేశ్, బీఆర్ఎస్ కన్వీనర్ మాధవ్‌రావు ఉన్నారు.

సందర్శకులతో నాగోబా కళకళ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన కేస్లాపూర్ నాగోబా జాతర ఆరంభమై రెండవ రోజు సోమవారం భక్తుల తాకిడి పెరిగింది. జిల్లా కేంద్రం నుంచి మంచిర్యాల, ఆసిఫాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులన్నీ వయా కేస్లాపూర్ మీదుగా వెళ్తున్నాయి. దీంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు సులభంగా నాగోబా సన్నిధికి చేరుకుంటున్నారు. నాగోబా దర్శనం కోసం బారులు తీరుతున్నారు.

భాన్ దేవత కు పూజలు

గోవాడలో బస చేసిన మెస్రం వంశీయులకు ప్రధాన్‌జీలు కిక్కిరి వాయిస్తూ నాగోబా చరిత్రను వివరించగా..మహిళలు ఆసక్తిగా తిలకించారు. ఇక్కడ ఉపవాస దీక్షను విరమింప జేసిన తర్వాత ఆలయం వెనుక ఉన్న భాన్ దేవతకు వారి సాంప్రదాయ వాయిద్యాలైన కాలికో, పేప్రే, డోలును వాయిస్తూ వెళ్లారు. అనంతరం తెల్లటి వస్త్రాలను ధరించి వరుసలో కాలినడకన వెళ్లారు. మర్రిచెట్టు సన్నిధిలోని కోనేరు నుంచి నీటిని తెచ్చి మట్టితో భాన్ దేవతను తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజను కేవలం మహిళలు మాత్రమే చేస్తారు.

పెర్సాపేన్‌కు పూజలు

మెస్రం వంశీయుల ఆలయం వెనుక వాయిద్యాలను మోగిస్తూ పెర్సాపేన్(పెద్ద దేవుడు) పూజలు చేశారు. ముందుగా ఖటోడ కోసు, హన్మంతు, పటేల్ వెంకట్‌రావ్ మెస్రం వంశీయులు సేకరించిన ధాన్యాలు ఒక చోటు ఉంచారు. బెల్లం, కుడక, పెసర పప్పు, దంపుడు బియ్యం నైవేద్యంగా పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజను కేవలం పురుషులు మాత్రమే చేయడం ఆచారం.

నేడు దర్బార్

నాగోబా జాతరలో 70 ఏండ్లుగా దర్బార్‌ను నిర్వహిస్తున్నారు. ఈ దర్బార్ మంగళవారం నిర్వహించడానికి ఐటీడీఏ అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం ఈ దర్బార్ కేవలం రాజకీయ దర్బార్‌గా మారిందని, ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు.

మాస్టర్ ప్లాన్‌పై అపోహలు నమ్మొద్దు



నవతెలంగాణ-నిర్మల్

మాస్టర్ ప్లాన్‌పై ప్రజలు, రైతులు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, అభ్యంతరాలన్ని పరిశీలించే రైతులందరికీ న్యాయం జరిగేలా చేస్తామని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. మాస్టర్ ప్లాన్‌పై సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నిర్మల్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ విషయంలో రైతులు ఎలాంటి అపోహలు, ఆందోళనలకు గురికావద్దని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. విశ్వనాథ్‌పేట్ నుండి నూతన కలెక్టరేట్ వరకు 100 ఫీట్ల రోడ్డు కేవలం ప్రతిపాదన మాత్రమే అని తెలిపారు. 100, 200 ఫీట్ల రోడ్డు అనేది సాధ్యం కాదని, రైతుల భూములు పోవని తెలిపారు. ప్రస్తుతం కలెక్టరేట్ నుండి బంగల్‌పేట్, వినాయక్‌సాగర్, విశ్వనాథ్‌పేట్ రోడ్డు విస్తీర్ణం పెంచుతామన్నారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్‌పై ఏమైనా అభ్యతరాలుంటే ఫిబ్రవరి 10వరకు తీసుకుంటామన్నారు. సమావేశంలో టిపిఓ సుమలత, కౌన్సిలర్‌లు పూదరి రాజేశ్వర్, యస్‌పి రాజు, గండ్రత్ రమణ, రామగోని తులసీ-నర్సాగౌడ్ , మతిన్, బిట్లింగ్ నవీన్, కొండ సవిత-శ్రీధర్, పూరడి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

లక్ష్మణచాంద : మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 16 మందికి నిర్మల్ ప్రత్యేక రెండవ న్యాయస్థానం రూ.35000 జరిమానా విధించిందని ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతూ పట్టుబడిన 9 మందికి రూ.1890, అలాగే జాదవ్ రాజుకు ఒక రోజు సాధారణ జైలు శిక్ష విధించిందని తెలిపారు.

నవతెలంగాణ

అంధత్వరహిత రాష్ట్రమే లక్ష్యంగా కంటి వెలుగు

నవతెలంగాణ-ఉట్నూర్

అంధత్వ రహిత రాష్ట్రంగా తెలంగాణను నిలిపేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ఆజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో, శ్యాంపూర్ కంటి వెలుగు వైద్య శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ నాయకుడు బొజ్జు నివాసం ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జును పరామర్శించారు. సంఘటనకు గల కారణాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ పంద్రా జైవంత్ రావ్, వైస్ ఎంపీపీ బాలాజీ, ప్యాక్స్ చైర్మన్ ఎస్సీ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అజిమోద్దీన్, కందుకూరి రమేష్ ఉన్నారు.

వినియోగదారులపై భారాలు ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్

వినియోగదారులపై భారాలు మోపే రెగ్యులేటర్ కమిషన్ ఆదేశాలు ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొమ్మెన సురేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గృహ వినియోగదారులకు జనవరి నెలలో కరెంట్ బిల్లులో అదనపు వినిమోగదారులకు డిపాజిట్ ఏసీడీ పేరిట భారం మోపడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గృహ వినియోగదారులపైన ఈ నెల బిల్లుతోనే కలిపి చెల్లించాలని డిస్కం తొలుత వసూలు చేయాలని నిర్ణయించారని అన్నారు. ఇంటికి కరెంట్ కనెక్షన్ తీసుకునే సమయంలో సాధారణంగా ఒక కిలోవాట్ లోడ్‌కు రూ. 200 చొప్పున నామమాత్రపు డిపాజిట్ వినియోగం గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రజల పైన భారం పడుతుందని వెంటనే వినిమోగదారులపై భారాలు మోపే రెగ్యులేటర్ కమిషన్ ఆదేశాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కలప పట్టివేత

నవతెలంగాణ-కడెం

కడెం అటవీ రేంజి పరిధిలోని పాండ్వాపూర్ క్రాస్ రోడ్ మీదుగా అక్రమంగా కారులో కలప తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు కడెం ఎఫ్ఆర్ఓ అనిత ఆదేశాలతో డిప్యూటీ రేంజ్ అధికారి సిద్దార్థ్ పాండ్వాపూర్ క్రాస్ రోడ్ వద్ద గత రాత్రి తనిఖీలు చేయగా ఎంహెచ్ 02 ఏబీ 2637 నెంబర్ హోండా సిటీ కారును ఆపేందుకు యత్నించగా కారు ఆపకుండా వేగంగా వెళ్లడంతో వెంబడించగా మున్యాల్ వద్ద నిందితులు కారును వదిలేసి పారారయ్యారు కలపతో ఉన్న కారును స్వాధీనం చేసుకొని రూ.65.934 విలువ గల 8 టేకు దుంగలను స్వాధీనం చేసుకొని కారును సీజ్ చేసినట్లు కడెం అటవీ రేంజ్ అధికారి అనిత తెలిపారు. ఈ తనిఖీల్లో బీట్ అధికారి అలీమ్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి శుద్ధ జలం

నవతెలంగాణ-మంచిర్యాల

ప్రతి ఇంటింటికి సురక్షిత తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు ఆండాలమ్మ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా నిర్మించిన మంచినీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి తాగునీరు నల్లల ద్వారా అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, కౌన్సిలర్ బొలిశెట్టి సునీత కిషన్, లావణ్య, డీసీసీబీ డైరెక్టర్ ఎర్రం తిరుపతి, కౌన్సిలర్లు, నాయకులు సుధాముల్ల హరికృష్ణ, పోరెడి రాజు, మినాజ్, జాఫర్, కొండల్ రావు, సురేష్, బల్లువ, తాజుద్దీన్, పల్ల రాజన్న, తూముల ప్రభాకర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

నవతెలంగాణ-జన్నారం

ప్రజల ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని పొన్కల్ గ్రామ సర్పంచ్ జక్కు భూమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా, మేదరి వాడలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాసవి మాత ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం, చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జక్కు సత్తయ్య మల్లాల బాపన్న పాల్గొన్నారు.

కంటి వెలుగుపై
ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



కంటి వెలుగుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని క్యాంపులో ఎక్కువ మంది హాజరయ్యే విధంగా క్షేత్ర సిబ్బంది ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని బంగారుగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని కంటి వెలుగు కేంద్రాన్ని, పాఠశాలలో చేపడుతున్న మన ఊరు మన బడి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రం పరిధిలోని ప్రజలకు కంటి పరీక్షలపై ఆశా, ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి వివరించి, శిబిరాలకు వచ్చే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి లబ్దిదారుడు తన ఆధార్ కార్డుతో శిబిరానికి రావాల్సిందిగా తెలియజేయాలని సూచించారు. దృష్టి లోపం కలిగిన వారికి పరీక్షల అనంతరం అవసరమైన రీడింగ్ కండ్ల అద్దాలను వెంటనే అందజేయడం జరుగుతోందని అన్నారు. ప్రిస్క్రైబ్డ్ అద్దాలను త్వరలో అందజేయడం జరుగుతోందని లబ్దిదారులకు వివరించాలని తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. అనంతరం పలువురు లబ్దిదారులతో కలెక్టర్ మాట్లాడి క్యాంపు ఉన్నట్లు ఎవరు చెప్పారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మన ఊరు మన బడి కార్యక్రమం కింద పాఠశాలలో చేపడుతున్న తరగతి గదుల మరమ్మతులు, వంట గది, మరుగుదొడ్లు, ప్రహరీగోడ, ఆట స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో మంచి పెయింటింగ్ వేయించాలని, డిజైన్ ఫ్లోరింగ్ పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు నోడల్ అధికారి డా. శైలజ, మెడికల్ ఆఫీసర్, వార్డ్ ఆఫీసర్, కంటి వెలుగు టీమ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆది, సోమ వారాల్లో పెద్దపెల్లిలో జరిగిన తెలంగాణ స్థాయి మొదటి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాలికల విభాగంలో అండర్ 10లో 4వ తరగతి చదువుతున్న సార్థ గౌరీ 'కరాటే వెపన్ కటాస్'లో బంగారు పతకం సొంతం చేసుకుంది. అండర్ 12లో ఐదో తరగతి చదువుతున్న చింతకింది లాక్షిత వెండి పతకం సాధించారు. బాలుర విభాగంలో అండర్ 12లో రాథోడ్ జశ్వంత్ బంగారు పతకం సాధించగా, కేంద్రే మనీష్ వెండి పతకం సాధించినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. పతకం సాధించిన విద్యార్థులను మాస్టర్ ప్రసాద్, పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు బొమ్మకంటి కిరణ్‌కుమార్, సదాల కార్తిక్, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ ప్రసన్నకృష్ణ, టోర్నమెంట్ చైర్మన్ సంతోష్ అభినందించారు.

వెడ్మ బొజ్జును పరామర్శించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత

నవతెలంగాణ-జైనూర్

ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్‌ను సోమవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత కనక రాజు పరామర్శించారు. ఉట్నూర్ మండల కేంద్రంలో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సానుభూతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కాలిపోయిన వస్తువులను పరిశీలించారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ అధికారులు ఈ విషయంపై విచారణ జరిపాలన్నారు. ఆయన వెంట జైనూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక గంగారాం, ఆదివాసీ నాయకులు జుగనాక ధర్మేందర్, ఆత్రం గుణవంత్‌రావు, దేవారీ ఉన్నారు.

ఆటో బోల్తా ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-కౌటాల

ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలైన ఘటన సోమవారం మండలంలోని ముత్తంపేట సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముత్తంపేట్ గ్రామానికి చెందిన ముగ్గురు కౌటాల వారసంతకు వెళ్లి సంత ముగించుకొని తిరిగి ఆటోలో ఇంటికి వస్తున్న క్రమంలో ముత్తంపేట్ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా వారిని సిర్పూర్(టి) సామాజిక ఆస్పత్రికి కుటుంబీకులు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కాగజ్‌నగర్ ఓ ప్రయివేటుఆస్పత్రికి తరలించినట్టు కుటుంబీకులు తెలిపారు.

మానవత్వం చాటిన ప్రధానోపాధ్యాయుడు

నవతెలంగాణ-జైనూర్

మండలంలోని జంగాం గ్రామంలో జై జంగు జై లింగు దీక్షలో ఉన్న భక్తులకు మహా అన్నదానం నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. సోమవారం ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో జై జంగు జై లింగు దీక్ష విరమణ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులందరికి అన్నదానంతో పాటు దీక్ష విరమణ సమయంలో శాలువాలతో సన్మానించారు. పెద్దఎత్తున వచ్చిన భక్తులకు అన్నదానం చేయడంతో చౌహాన్ శ్రీనివాస్ కుటుంబసభ్యులను భక్తులు అభినందించారు.

కంటి వెలుగును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-జైనూర్

కంటి వెలుగు కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతిరోజు సమయపాలన పాటించాలన్నారు. ప్రతి ఒక్కరికి కండ్ల సమస్యలను పరిశీలించి అద్దాలు అందించాలని పేర్కొన్నారు. మండల వివరాలను వైద్యాధికారి జితేందర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు మండలంలో నిర్వహించిన వివరాల రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సూపర్‌వైజర్ రమేష్ పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజావాణిలో వచ్చే అర్జీలను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సంబంధ సమస్యలు, పింఛన్ మంజూరు, పట్టా సర్టిఫికెట్లు, ప్రభుత్వ భూములలో అనధికార నిర్మాణాలపై ఫిర్యాదులు, వ్యక్తిగత సమస్యలు, ఉపాధి, తదితర వంటి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పింఛన్లకు సంబంధించిన సమస్యలను జిల్లా గ్రామీణాభివృద్ధి ఏపీఓను సంప్రదించి సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. అనంతరం జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు పాటించాల్సిన నిబంధనలకు సంబంధించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్డీఓ అరవింద్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పశు సంవర్థక అధికారి కిషన్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఎల్‌డీఎం ప్రసాద్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, ఏపీఓ శేషారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ-నార్నూర్

మండలంలో కంటి వెలుగు శిబిరం కొనసాగుతోంది. మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో సోమవారం రెండు వందలపైన మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు హెచ్ఈఓ నాందేవ్ తెలిపారు. అదేవిధంగా గాదిగూడ మండలంలోని కంటి వెలుగు శిబిరాన్ని అర్జుని గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో కొనసాగుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సాయి ప్రసాద్ పరిశీలించారు. ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో హెల్త్ సూపర్‌వైజర్ సత్యెవ్వ వైద్యసిబ్బంది ఆశా కార్యకర్తలు ఉన్నారు.

పీవీటీజీ గ్రూప్స్ అధ్యయనం

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని పీవీటీజీ గ్రూప్స్ జీవన విధానం, వారి ప్రస్తుత పరిస్థితులపై అధ్యయనం చేయడానికి హైదరాబాద్ నుండి మిత జ్యూస్ అడాప్ట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ అన్ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్స్ హైదరాబాద్ నుండి సోమవారం మండలంలోని లఖంపూర్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ఆర్థికంగా మహిళలు బలపడాలని, ఎవరి మీద ఆధారపడకుండా బతకాలని అన్నారు. ఇక్కడి వాతావరణం బాగుందని తెలిపారు. వారితో ఓఎస్డీ ఐటీడీఏ ఉట్నూర్ కృష్ణయ్య, ఏపీఓ, ఏ భాస్కర్, పాఠశాల హెచ్ఎం అశోక్‌రావ్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల స్థాపనకే ప్రత్యేక బలగాల కవాతు



నవతెలంగాణ-ఉట్నూర్

శాంతి భద్రతల స్థాపనకే ప్రత్యేక బలగాల కవాతు నిర్వహించడం జరుగుతుందని సీఐ సైదారావ్ అన్నారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో పోలీసులు సోమవారం మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఎస్సై భరత్ సుమన్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మైనార్టీ బాలుర గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-జైనూర్

ఉట్నూర్ మైనార్టీ బాలుర గురుకులంలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వనతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉట్నూర్, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, ఇంద్రవెల్లి మండలాల మైనార్టీ విద్యార్థులు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరంలో హెచ్ఇసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ నెల 15 నుండి 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇందులో ముస్లీం మైనార్టీ 52, క్రిస్టియన్ 4, ఇతర మైనార్టీ 4, ఎస్సీ, ఎస్టీ 4, ఓసీ 2, బీసీ 10 సీట్లు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాల కోసం 7207998969 ఫోన్‌లో సంప్రదించాలని కోరారు.